# పాశుపత బ్రహ్మోపనిషత్తు

– డా. రామనాథపరిమి

**ఉపోద్ఘాతము :**

అథర్వణవేదప్రవిభక్తమై హంససూత్రస్వరూపాన్ని ప్రకటీకరిస్తూ నిష్ప్రతియోగిక బ్రహ్మమాత్రంలో పర్యవస్తిస్తున్నదీ పాశుపతబ్రహ్మోపనిషత్తు. స్వయంభువైన బ్రహ్మ సృష్టిచేయాలన్న కోరికను కలవాడై స్వాన్యమైన జగత్కల్పనను గావించాడు. బ్రహ్మపుత్రుడైన వైశ్రవణుడనే వాలఖిల్యుడు తండ్రిని సమీపించినవాడై సప్తధా పరిప్రశ్న చేస్తున్నాడు.

ఉపనిషద్వాఙ్మయంలో శుద్ధత తప్ప మరొక గుణం కనిపించదు. ఆ వ్యక్తుల జీవితాల నిండా బ్రహ్మమే. వారి సల్లాపాలలో, పాఠాలలో, బంధుత్వాలలో, ఏకాంతంలో బ్రహ్మమే. వారి మనఃపద్మంలో పుట్టే ప్రతీ ఆలోచనా ముఖపద్మం నుండి వెలికివచ్చే ప్రతీ మాటా బ్రహ్మాన్నధికరించే. లౌకిక మానవులందరూ ధనార్జనలోనూ అధికారార్జనలోనూ తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎంత ఆసక్తినీ, ఇష్టాన్నీ కనబరుస్తుందో అంతే ఇష్టంతో తమ జీవం మొత్తాన్నీ వెచ్చించి ఆత్మరిరంస కోసం, ఉన్నతికోసం ఈ ధన్యులందరూ బ్రతికిమనకోసం తమ అనుభవాలను పంచిపెట్టారు. గురుశిష్యులమధ్యలోనూ తండ్రీకొడుకుల నడుమనా విలాసాలుపోయేది పరబ్రహ్మ తత్త్వమే.

వాలఖిల్యుడు వేసిన ఏడు ప్రశ్నలూ ఎంత ఆలోచన చేస్తేఎంత తీక్ష్ణంగా సృష్టిని గమనిస్తే పుట్టాయో అనిపిస్తుంది. నానా వస్తుమయమైన ప్రపంచంలో చేయిదూర్చి ఏ భోగవస్తువును ఎంత బలంగా లాగుకుందామా అన్న ఆలోచనే మనకు కలుగుతుంది. శరీరాన్ని ఒక తోలులా త్రోసిరాజని తపోజీవనం గడిపే మునిపుంగవుడికి వచ్చే ప్రశ్నలు **“ఎవరి ఆజ్ఞతో రవిచంద్రగ్రహాదులు ప్రవర్తిస్తున్నాయి?”** ఇటువంటి విధంగానే

ఉంటాయి. సమాధానం ఇస్తున్నది సృష్టికర్త. ఒక కుమ్మరి తాను చేసిన వస్తువుల దృష్ట్యా ఎటువంటివాడో చరాచరసృష్టిదృష్ట్యా ఈ విధాత అటువంటివాడు. ఆయన మనసువిప్పి మాట్లాడుతున్నాడు. ఈ దృష్టితో మనం చూడగలిగితేనే **"అహోరాత్రాదయో మత్సంవర్ధితాః"** ఇత్యాది సమాధానాలలో లోతు కొద్దిగా అయినా అవగతమౌతుంది. సృష్టి యజ్ఞానికి కర్తృత్వ నిరూపణం ఇక్కడ చూడవచ్చు. దానికి పశుకర్త అయిన రుద్రుడు యాగదేవుడు. విష్ణువు అధ్వర్యుడు. ఇంద్రుడు హోత. దేవతారూపేణ పశుపతి యజ్ఞభుక్కు. ఈ ఉపనిషత్తులో ప్రధానంగా కనిపించేది నాదానుసంధానయజ్ఞం. ఇక్కడ హంసతత్త్వము ప్రతిష్ఠాపన చేయబడుతోంది. సోహమే వర్ణవ్యత్యయమై హంస అయింది. ఈ నాదానుసంధానం మనసుతో చేయడమే యజ్ఞమని చెప్పబడుతోంది. ఇలా ఉచ్ఛ్వాసనిశ్వాసలలో ఉపాసిస్తున్న జీవుడు తన్మయవికారాన్ని పొందుతున్నాడు. హంసమహిమ విస్తారమైంది. పరమాత్మస్వరూపమే హంస. లోపలా వెలుపలా చరించేది హంస. సర్వప్రాణుల అంతరంగాలలో కామశబ్దాది విషసర్పగ్రాసనం చేసే సుపర్ణస్వరూపం హంస. ప్రత్యగభిన్నమైన బ్రహ్మను నేను అన్న జ్ఞానం కలిగిన వ్యక్తిలో అంతరమూ బాహ్యమూ వ్యాపించి పరిపూర్ణతను పొందేది హంస. హంసయే సదాశివుడు. (హంసో నామ సదాశివః).

వ్యక్తమైన యజ్ఞసూత్రానికీ బ్రహ్మసూత్రానికీ సదృక్ష చెప్పబడుతోంది. ఇది ఒక గొప్ప ఉపాస్యభావన. భౌతికంగా నిర్దేశింపబడిన ప్రతీ వైదిక సదాచారవిధికీ ఒక తాత్త్విక భావకుంచిక ఉంటుంది. అది చిక్కితే ఆ విధిని చూసే చూపు మారిపోతుంది. ఉపనిషన్మాత దయాఫలితంగా యజ్ఞోపవీతం బ్రహ్మసూత్రాభివర్తనం చెంది చిద్గ్రంథి బంధనాన్ని పొంది అద్వైత గ్రంథిగా పర్యవసించింది. అద్వైతగ్రంథి – ఈ మాట ఎంత గొప్పది! వ్యష్టి–సమిష్టి జ్ఞానాలను ఏకం చేసుకున్న చైతన్యం గ్రంథిలో బంధింపబడితే అద్వైతమెలా అవుతుంది అని ప్రశ్న. ఈ ఐక్యగ్రంథి పడడం వల్ల వాటి భేదం మింగివేయబడింది కనుక ఈ అద్వైతగ్రంథి అద్వితీయపరమాత్మయే అవుతుందని సమాధానం.

మనోయజ్ఞానికి హంస యజ్ఞసూత్రం. బ్రహ్మయజ్ఞమయమైన ప్రణవము బ్రహ్మసూత్రం. ఇది బ్రహ్మయజ్ఞమయమైన మోక్షక్రమం. ఈ అంతర్యజ్ఞమైన మనోయజ్ఞ ఫలితంగా విరాజిల్లే స్వరూపమే హంస. దాని స్వరూపమే యజ్ఞసూత్రం. హంసయే సర్వంసమస్తం. తదన్యవస్తువు మరొకటి లేదు.

అశ్వమేధయజ్ఞతత్త్వమిక్కడ నిరూపింపబడింది. అశ్వమేధకథ నిర్విశేషమహా జ్ఞానయజ్ఞకథ. శ్వశబ్దానికి రేపు లేదా భవిష్యత్తు అని అర్థం. ఈ రేపు లేదు అనే బుద్ధే అశ్వమేధ. ఉన్నది స్వజ్ఞానసమకాలమే కానీ, విడిగా కాలమంటూ ఏదీ లేదు. ఈ యజ్ఞం ఒక మహాత్యాగం. లౌకికప్రపంచదృష్టిని త్యజించడమే ఈ యజ్ఞము. అటువంటి అశ్వమేధమహాయజ్ఞంలో నిష్ప్రతియోగికస్వమాత్రంగా రాజిల్లేవాడు రాజు. ఆ రాజు యొక్క స్వకృతసాధనానుష్ఠాన ఫలితంగా అనుగ్రహింపబడిన మిత్రరాజులు కృతార్థతను చెంది రెండు రకాలైన బ్రహ్మచర్యమును ఆచరిస్తున్నారు. బ్రహ్మచర్యమంటే బ్రహ్మన్ని చేరుకోవడం. ఇక్కడి అశ్వము ఆత్మజ్ఞానము. విధానము మనో అశ్వసంచార విజయము. ఇదే ముక్తిక్రమము.

బ్రహ్మాకారవృత్తి కథ ఎటువంటిదో ప్రబోధిస్తూ ఈ ఉపనిషత్తు యొక్క ఉత్తరకాండ ప్రారంభమవుతుంది. సంధ్య అంటే ఏమిటి అని. ప్రత్యక్, పరాక్ జ్ఞానముల సిద్ధిని ఐక్యం చేసే బ్రహ్మజ్ఞానప్రభ ఏదైతే ఉందో అదే సంధ్య. దానిని ఉపాసించడమే సంధ్యోపాసన. ఈ కాలాన్నే ధీమంతులు గడుపుతూ ఉంటారు.

పశుపతి అయిన శివుడు నిరంతరసాక్షీభూతుడై ప్రకాశిస్తున్నాడు. ఆయన ఆజ్ఞానుసారమే బుద్ధి తన కార్యాలను సాధిస్తోంది. ప్రాణం నిర్దేశితమార్గానువర్తి అయి ఉంది. వాక్కు వెలికివస్తోంది. కన్ను చూడగలుగుతోంది. చెవి వినగలుగుతోంది. మిగిలిన శరీరాంగాలన్నీ ఆయన కనుసన్నలలోనే అలుపు సొలుపూ లేనివై నిరంతరాయంగా కార్యోన్ముఖులై ఉన్నవి. అయినా ఆ పరమేశ్వరుడు జ్ఞాతాజ్ఞాతాలకు

అతీతుడై ఉన్నాడు. బ్రహ్మపదార్థం ఇంద్రియాలకతీతం. అది సర్వాతీతమైన కాంతిపుంజం. విశ్వవ్యాప్తమైన ఈ కాంతిలో గాంఢతమస్సు వంటి మాయ ఉండగలదా అని ప్రశ్న. మాయ ఉనికి కేవలం జీవుడి అజ్ఞానం వల్లనే ఏర్పడుతున్నది. నిజానికి సర్వాతీతమైన ఆత్మతత్త్వస్వరూపం జీవుడూబ్రహ్మమూ ఇత్యాది నామాలకతీతంగా ఉంది. దానికి వర్ణాలూ కులాలూ అవస్థలూ ధర్మాధర్మాలూ ఇత్యాదులు లేవు. ఉన్నది అది ఒక్కటే.

సర్వోన్నతమైన ఆత్మసత్యాన్ని తెలుసుకున్న యోగిపుంగవుడు ఏ విధంగానైతే ఆకాశం సర్వవ్యాప్తమవడం చేత నిశ్చలమైందో అలా నిశ్చలుడై ఉంటాడు. భౌతికమైన ఆంక్షలు నశ్వరమైన లౌకికుడికి. ఈ ఆహారం పుచ్చుకోవాలనీ ఈ ఆహారం తినవద్దనీ ఇత్యాదులు శుద్ధహృదయంకోసంగా అందరూ పాటించేవి. ఆత్మజ్ఞానికి ఈ ఆంక్షలన్నీ లేవు. పరతత్త్వాన్ని తెలుసుకున్నవాడు ఆ జ్ఞానంతో మొత్తాన్నీ మింగివేస్తుంటాడు. అతనికి ప్రపంచమంతా భక్ష్యమూ, భోజ్యమే. అతని ఉదరానికి, నాలుకకూ పరిమితులు లేవు. ఏదైతే కొలతకు రాగల వస్తువు అవుతుందోదానిని జ్ఞానంతో అరాయించుకోగలడు. పరబ్రహ్మ తప్పఇంక మరేదానికీ ఆతని దగ్గర ఉనికి ఉండదు.

ఉన్నది పరబ్రహ్మమే అయినప్పుడు అతని వద్ద మాయకు కూడా ఉనికి లేదు. ఇదే మాయాబంధ విమోచన విధానం. బ్రహ్మజ్ఞానంతో సాక్షిమాత్రంగా అయి ఆత్మధ్యానం చేసేవాడికి ఆత్మే తప్ప మాయ ఉండేందుకు ఆస్కారం లేదు. అతడు ఈ ప్రపంచాన్ని శుద్ధ బుద్ధ ముక్త దృష్టి కలిగినవాడై చూస్తూ కూడా దేనినీ చూడడు. ఆత్మదర్శనం అతనికి నిరంతరాయానుభూతి.

స్వస్తి

# పాశుపతబ్రహ్మోపనిషత్

శ్లో. పాశుపతబ్రహ్మవిద్యాసంవేద్యం పరమాక్షరం ।
పరమానందసంపూర్ణం రామచంద్రపదం భజే ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ పాశుపతబ్రహ్మోపనిషత్ ప్రారంభః**

**హరిః ఓం ..**

అథ హ వై స్వయంభూర్బ్రహ్మా ప్రజాః సృజానీతి కామకామో జాయతే కామేశ్వరో వైశ్రవణః. వైశ్రవణో బ్రహ్మపుత్రో వాలఖిల్యః స్వయంభువం పరిపృచ్ఛతి జగతాం కా విద్యా కా దేవతా జాగ్రత్తురీయయోరస్య కో దేవో యాని తస్య వశాని కాలాః కియత్ప్రమాణాః కస్యాజ్ఞయా రవిచంద్రగ్రహాదయో భాసంతే కస్య మహిమా గగనస్వరూప ఏతదహం శ్రోతుమిచ్ఛామి నాన్యో జానాతి త్వం బ్రూహి బ్రహ్మన్. స్వయంభూరువాచ కృత్స్నజగతాం మాతృకా విద్యా ద్విత్రివర్ణసహితా ద్వివర్ణమాత్రా త్రివర్ణసహితా. చతుర్మాత్రాత్మకోంకారో మమ ప్రాణాత్మికా దేవతా. అహమేవ జగత్త్రయస్యైకః పతిః. మమ వశాని సర్వాణి యుగాన్యపి. అహోరాత్రాదయో మత్సంవర్ధితాః కాలాః. మమ రూపా రవేస్తేజశ్చంద్రనక్షత్రగ్రహతేజాంసి చ. గగనో మమ త్రిశక్తిమాయాస్వరూపో నాన్యో మదస్తి. తమోమాయాత్మకో రుద్రః సాత్త్వికమాయాత్మకో విష్ణూ రాజసమాయాత్మకో బ్రహ్మా. ఇంద్రాదయస్తామస

రాజసాత్త్వికా న సాత్త్వికః కోఽపి అఘోరః సర్వసాధారణస్వరూపః. సమస్తయాగానాం రుద్రః పశుపతిః కర్తా. రుద్రో యాగదేవో విష్ణురధ్వర్యుర్హోతేంద్రో దేవతా యజ్ఞభుగ్ మానసం బ్రహ్మ మాహేశ్వరం బ్రహ్మ మానసం హంసః సోఽహం హంస ఇతి. తన్మయయజ్ఞో నాదానుసంధానం. తన్మయవికారో జీవః. పరమాత్మ స్వరూపో హంసః. అంతర్బహిశ్చరతి హంసః. అంతర్గతోఽనవ కాశాంతర్గత సుపర్ణస్వరూపో హంసః. షణ్ణవతితత్త్వతంతువద్వ్యక్తం చిత్సూత్రత్రయచిన్మయలక్షణం నవ తత్త్వత్రిరావృతం బ్రహ్మవిష్ణుమహేశ్వర ఆత్మకమగ్నిత్రయకలోపేతం చిద్గ్రంథిబంధనం. అద్వైతగ్రంథిః యజ్ఞసాధారణాంగం బహిరంతర్జ్వలనం యజ్ఞాంగలక్షణబ్రహ్మస్వరూపో హంసః. ఉపవీత లక్షణసూత్రబ్రహ్మగా యజ్ఞాః. బ్రహ్మాంగలక్షణయుక్తో యజ్ఞసూత్రం. తద్బ్రహ్మసూత్రం. యజ్ఞ సూత్రసంబంధీ బ్రహ్మయజ్ఞః. తత్స్వరూపోఽఙ్గాని మాత్రాణి మనో యజ్ఞస్య హంసో యజ్ఞసూత్రం. ప్రణవం బ్రహ్మసూత్రం బ్రహ్మయజ్ఞమయం. ప్రణవాంతర్వర్తీ హంసో బ్రహ్మసూత్రం. తదేవ బ్రహ్మయజ్ఞమయం మోక్షక్రమం. బ్రహ్మసంధ్యాక్రియా మనోయాగః. సంధ్యాక్రియా మనోయాగస్య లక్షణం. యజ్ఞసూత్రప్రణవబ్రహ్మయజ్ఞక్రియాయుక్తో బ్రాహ్మణః. బ్రహ్మచర్యేణ చరంతి దేవాః. హంససూత్రచర్యా యజ్ఞాః. హంసప్రణవయోరభేదః. హంసస్య ప్రార్థనాస్త్రికాలాః. త్రికాలస్త్రివర్ణాః. త్రేతాగ్న్యనుసంధానో యాగః. త్రేతాగ్న్యాత్మాకృతి వర్ణోంకార హంసాను సంధానోఽన్తర్యాగః. చిత్స్వరూపవత్తన్మయం తురీయస్వరూపం. అంతరాదిత్యే జ్యోతిఃస్వరూపో హంసః. యజ్ఞాంగం బ్రహ్మసంపత్తిః. బ్రహ్మప్రవృత్తౌ తత్ప్రణవహంససూత్రేణైవ ధ్యానమాచరంతి. ప్రోవాచ పునః స్వయంభువం ప్రతిజానీతే బ్రహ్మపుత్రో ఋషిర్వాలఖిల్యః. హంససూత్రాణి కతిసంఖ్యాని కియద్వా ప్రమాణం. హృద్యాదిత్యమరీచీనాం పదం షణ్ణవతిః. చిత్సూత్రఘ్రాణయోః స్వర్నిర్గతాప్రణవధారా షడంగులదశాశీతిః. వామబాహుర్దక్షిణకట్యోరంతశ్చరతి హంసః పరమాత్మా బ్రహ్మగుహ్యప్రకారో నాన్యత్ర విదితః. జానంతి తేఽమృతఫలకాః. సర్వకాలం హంసం

ప్రకాశకం. ప్రణవహంసాంతర్ధ్యానప్రకృతిం వినా న ముక్తిః. నవసూత్రాన్పరిచర్చితాన్. తేఽపి యద్బ్రహ్మ చరంతి. అంతరాదిత్యే న జ్ఞాతం మనుష్యాణాం. జగదాదిత్యో రోచత ఇతి జ్ఞాత్వా తే మర్త్యా విబుధాస్తపన ప్రార్థనాయుక్తా ఆచరంతి. వాజపేయః పశుహర్తా అధ్వర్యురింద్రో దేవతా అహింసా ధర్మయాగః పరమహంసోఽధ్వర్యుః పరమాత్మా దేవతా పశుపతిః బ్రహ్మోపనిషదో బ్రహ్మ. స్వాధ్యాయయుక్తా బ్రాహ్మణాశ్చరంతి. అశ్వమేధో మహాయజ్ఞకథా. తద్రాజ్ఞా బ్రహ్మచర్యమాచరంతి. సర్వేషాం పూర్వోక్తబ్రహ్మయజ్ఞక్రమం ముక్తిక్రమమితి బ్రహ్మపుత్రః ప్రోవాచ. ఉదితో హంస ఋషిః. స్వయంభూస్తిరోదధే. రుద్రో బ్రహ్మోపనిషదో హంసజ్యోతిః పశుపతిః ప్రణవస్తారకః స ఏవం వేద. హంసాత్మమాలికావర్ణబ్రహ్మకాలప్రచోదితా. పరమాత్మా పుమానితి బ్రహ్మసంపత్తికారిణీ ॥ ॥ 1 ॥

అధ్యాత్మబ్రహ్మకల్పస్యాకృతిః కీదృశీ కథా ।
బ్రహ్మజ్ఞానప్రభాసంధ్యాకాలో గచ్ఛతి ధీమతాం ।
హంసాఖ్యో దేవమాత్మాఖ్యమాత్మతత్త్వప్రజా కథం ॥ ॥ 2 ॥

అంతఃప్రణవనాదాఖ్యో హంసః ప్రత్యయబోధకః ।
అంతర్గతప్రమాగూఢం జ్ఞాననాలం విరాజితం ॥ ॥ 3 ॥

శివశక్త్యాత్మకం రూపం చిన్మయానందవేదితం ।
నాదబిందుకలా త్రీణి నేత్రం విశ్వవిచేష్టితం ॥ ॥ 4 ॥

త్రియంగాని శిఖా త్రీణి ద్విత్రాణాం సంఖ్యమాకృతిః ।
అంతర్గూఢప్రమా హంసః ప్రమాణాన్నిర్గతం బహిః ॥ ॥ 5 ॥

బ్రహ్మసూత్రపదం జ్ఞేయం బ్రాహ్మం విధ్యుక్తలక్షణం ।
హంసార్కప్రణవధ్యానమిత్యుక్తో జ్ఞానసాగరే ॥ ॥ 6 ॥

ఏతద్విజ్ఞానమత్రేణ జ్ఞానసాగరపారగః ।
స్వతః శివః పశుపతిః సాక్షీ సర్వస్య సర్వదా ॥ ॥ 7 ॥

సర్వేషాం తు మనస్తేన ప్రేరితం నియమేన తు ।
విషయే గచ్ఛతి ప్రాణశ్చేష్టతే వాగ్వదత్యపి ॥ ॥ 8 ॥

చక్షుః పశ్యతి రూపాణి శ్రోత్రం సర్వం శృణోత్యపి ।
అన్యాని కాని సర్వాణి తేనైవ ప్రేరితాని తు ॥ ॥ 9 ॥

స్వం స్వం విషయముద్దిశ్య ప్రవర్తంతే నిరంతరం ।
ప్రవర్తకత్వం చాప్యస్య మాయయా న స్వభావతః ॥ ॥ 10 ॥

శ్రోత్రమాత్మని చాధ్యస్తం స్వయం పశుపతిః పుమాన్ ।
అనుప్రవిశ్య శ్రోత్రస్య దదాతి శ్రోత్రతాం శివః ॥ ॥ 11 ॥

మనః స్వాత్మని చాధ్యస్తం ప్రవిశ్య పరమేశ్వరః ।
మనస్త్వం తస్య సత్త్వస్థో దదాతి నియమేన తు ॥ ॥ 12 ॥

స ఏవ విదితాదన్యస్తథైవావిదితాదపి ।
అన్యేషామింద్రియాణాం తు కల్పితానామపీశ్వరః ॥ ॥ 13 ॥

తత్తద్రూపమను ప్రాప్య దదాతి నియమేన తు ।
తతశ్చక్షుశ్చ వాక్చైవ మనశ్చాన్యాని ఖాని చ ॥ ॥ 14 ॥

న గచ్ఛంతి స్వయంజ్యోతిఃస్వభావే పరమాత్మని ।
అకర్తృవిషయప్రత్యక్ప్రకాశం స్వాత్మనైవ తు ॥ ॥ 15 ॥

వినా తర్కప్రమాణాభ్యాం బ్రహ్మ యో వేద వేద సః ।
ప్రత్యగాత్మా పరంజ్యోతిర్మాయా సా తు మహత్తమః ॥ ॥ 16 ॥

తథా సతి కథం మాయాసంభవః ప్రత్యగాత్మని ।
తస్మాత్తర్కప్రమాణాభ్యాం స్వానుభూత్యా చ చిద్ఘనే ॥ ॥ 17 ॥

స్వప్రకాశైకసంసిద్ధే నాస్తి మాయా పరాత్మని ।
వ్యావహారికదృష్ట్యేయం విద్యావిద్యా న చాన్యథా ॥ ॥ 18 ॥

తత్త్వదృష్ట్యా తు నాస్త్యేవ తత్త్వమేవాస్తి కేవలం ।
వ్యావహారిక దృష్టిస్తు ప్రకాశావ్యభిచారితః ॥ ॥ 19 ॥

ప్రకాశ ఏవ సతతం తస్మాదద్వైత ఏవ హి ।
అద్వైతమితి చోక్తిశ్చ ప్రకాశావ్యభిచారతః ॥ ॥ 20 ॥

ప్రకాశ ఏవ సతతం తస్మాన్మౌనం హి యుజ్యతే ।
అయమర్థో మహాన్యస్య స్వయమేవ ప్రకాశితః ॥ ॥ 21 ॥

న స జీవో న చ బ్రహ్మా న చాన్యదపి కించన ।
న తస్య వర్ణా విద్యంతే నాశ్రమాశ్చ తథైవ చ ॥ ॥ 22 ॥

న తస్య ధర్మోఽధర్మశ్చ న నిషేధో విధిర్న చ ।
యదా బ్రహ్మాత్మకం సర్వం విభాతి తత ఏవ తు ॥ ॥ 23 ॥

తదా దుఃఖాదిభేదోఽయమాభాసోఽపి న భాసతే ।
జగజ్జీవాదిరూపేణ పశ్యన్నపి పరాత్మవిత్ ॥ ॥ 24 ॥

న తత్పశ్యతి చిద్రూపం బ్రహ్మవస్త్వేవ పశ్యతి ।
ధర్మధర్మిత్వవార్తా చ భేదే సతి హి భిద్యతే ॥ ॥ 25 ॥

భేదాభేదస్తథా భేదాభేదః సాక్షాత్పరాత్మనః ।
నాస్తి స్వాత్మాతిరేకేణ స్వయమేవాస్తి సర్వదా ॥ ॥ 26 ॥

బ్రహ్మైవ విద్యతే సాక్షాద్వస్తుతోఽవస్తుతోఽపి చ ।
తథైవ బ్రహ్మవిజ్ఞానీ కిం గృహ్ణాతి జహాతి కిం ॥ ॥ 27 ॥

అధిష్ఠానమనౌపమ్యమవాఙ్మనసగోచరం ।
యత్తదద్రేశ్యమగ్రాహ్యమగోత్రం రూపవర్జితం ॥ ॥ 28 ॥

అచక్షుఃశ్రోత్రమత్యర్థం తదపాణిపదం తథా ।
నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం చ తదవ్యయం ॥ ॥ 29 ॥

బ్రహ్మైవేదమమృతం తత్పురస్తాద్ బ్రహ్మానందం పరమం చైవ పశ్చాత్ ।
బ్రహ్మానందం పరమం దక్షిణే చ బ్రహ్మానందం పరమం చోత్తరే చ ॥ ॥ 30 ॥

స్వాత్మన్యేవ స్వయం సర్వం సదా పశ్యతి నిర్భయః ।
తదా ముక్తో న ముక్తశ్చ బద్ధస్యైవ విముక్తతా ॥ ॥ 31 ॥

ఏవంరూపా పరా విద్యా సత్యేన తపసాపి చ ।
బ్రహ్మచర్యాదిభిర్ధర్మైర్లభ్యా వేదాంతవర్త్మనా ॥ ॥ 32 ॥

స్వశరీరే స్వయంజ్యోతిఃస్వరూపం పారమార్థికం ।
క్షీణదోషః ప్రపశ్యంతి నేతరే మాయయావృతాః ॥ ॥ 33 ॥

ఏవం స్వరూపవిజ్ఞానం యస్య కస్యాస్తి యోగినః ।
కుత్రచిద్గమనం నాస్తి తస్య సంపూర్ణరూపిణః ॥ ॥ 34 ॥

ఆకాశమేకం సంపూర్ణం కుత్రచిన్న హి గచ్ఛతి ।
తద్వద్బ్రహ్మాత్మవిచ్ఛ్రేష్ఠః కుత్రచిన్నైవ గచ్ఛతి ॥ ॥ 35 ॥

అభక్ష్యస్య నివృత్త్యా తు విశుద్ధం హృదయం భవేత్ ।
ఆహారశుద్ధౌ చిత్తస్య విశుద్ధిర్భవతి స్వతః ॥ ॥ 36 ॥

చిత్తశుద్ధౌ క్రమాజ్జ్ఞానం త్రుట్యంతి గ్రంథయః స్ఫుటం ।
అభక్ష్యం బ్రహ్మవిజ్ఞానవిహీనస్యైవ దేహినః ॥ ॥ 37 ॥

న సమ్యగ్జ్ఞానినస్తద్వత్స్వరూపం సకలం ఖలు ।
అహమన్నం సదాన్నాద ఇతి హి బ్రహ్మవేదనం ॥ ॥ 38 ॥

బ్రహ్మవిద్గ్రసతి జ్ఞానాత్సర్వం బ్రహ్మాత్మనైవ తు ।
బ్రహ్మక్షత్రాదికం సర్వం యస్య స్యాదోదనం సదా ॥ ॥ 39 ॥

యస్యోపసేచనం మృత్యుస్తం జ్ఞానీ తాదృశః ఖలు ।
బ్రహ్మస్వరూపవిజ్ఞానాజ్జగద్భోజ్యం భవేత్ఖలు ॥ ॥ 40 ॥

జగదాత్మతయా భాతి యదా భోజ్యం భవేత్తదా ।
బ్రహ్మస్వాత్మతయా నిత్యం భక్షితం సకలం తదా ॥ ॥ 41 ॥

యదాభాసేన రూపేణ జగద్భోజ్యం భవేత తత్ ।
మానతః స్వాత్మనా భాతం భక్షితం భవతి ధ్రువం ॥ ॥ 42 ॥

స్వస్వరూపం స్వయం భుంక్తే నాస్తి భోజ్యం పృథక్ స్వతః ।
అస్తి చేదస్తితారూపం బ్రహ్మైవాస్తిత్వలక్షణం ॥ ॥ 43 ॥

అస్తితాలక్షణా సత్తా సత్తా బ్రహ్మ న చాపరా ।
నాస్తి సత్తాతిరేకేణ నాస్తి మాయా చ వస్తుతః ॥ ॥ 44 ॥

యోగినామాత్మనిష్ఠానాం మాయా స్వాత్మని కల్పితా ।
సాక్షిరూపతయా భాతి బ్రహ్మజ్ఞానేన బాధితా ॥ ॥ 45 ॥

బ్రహ్మవిజ్ఞానసంపన్నః ప్రతీతమఖిలం జగత్ ।
పశ్యన్నపి సదా నైవ పశ్యతి స్వాత్మనః పృథక్ ॥ ॥ 46 ॥

**ఇత్యుపనిషత్**

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి పాశుపతబ్రహ్మోపనిషత్సమాప్తః**